# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శనివారం, 22 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 201 పేజీలు 08 వెల : 6/-




## భాష ఆధారంగా విభజన వద్దు..

**న్యూఢిల్లీ :** మధ్య ఎన్న డూ ఎటువంటి శత్రుత్వమూ లేదని, అవి పస్వరం సుసంపన్నం చేసుకున్నాయని, త ద్వారా భాష ప్రాతిపదికపై వివక్ష ప్రదర్శన యత్నాలకు అవి గట్టి గుణపాఠం నేర్పాయ ని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలో 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్ ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని మోడీ మరాఠీని సంపూర్ణ భాషగా శ్లాఘించారు. ధైర్య సాహసాలు. రమ్యత, సున్నితత్వం, స మానత్వ లక్షణాలు కలగలిసిన భాష అది అని ఆయన పేర్కొన్నారు. 'భారతీయ భాష ల మధ్య ఎన్నడూ ఎటువంటి విరోధమూ లే దు. భాషలు ఎల్లప్పుడూ ప్రభావం చూపా యి, పరస్పరం సుసంపన్నం చేసుకున్నా యి' అని మోడీ చెప్పారు. భాషల ఆధారం గా విభజనల సృష్టికి ప్రయత్నాలు జరిగినప్పుడు భారత్‌లో భాషాపరమైన వారసత్వ సంపద గట్టి సమాధానం ఇచ్చిందని ఆయ న తెలిపారు. 'ఈ దురవగాహనలకు దూరం గా ఉండి, అన్ని భాషలను స్వాగతించి, సు సంపన్నం చేసుకోవడం మన సామాజిక బా ధ్యత' అని ప్రధాని స్పష్టం చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి) అమలు దేశవ్యాప్తంగా త్రిభాషా సూత్రాన్ని విధించే యత్నం అన్న తన వ్యాఖ్యలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పునరుద్ఘాటించిన రోజు ప్రధాని మోడీ ఆ ప్రకటన చేయడం గమనార్హం. భారత్ ప్రపంచంలో అత్యంత ప్రాచీన సజీవ నాగరికతల్లో ఒకటి అని, దేశం నిరంతరం పరివర్తన చెందుతూ, కొత్త అభిప్రాయాలను, మార్పులను స్వాగతించడం ఇందుకు కారణమని మోడీ పేర్కొన్నారు. 'ప్రపంచంలో అతి పెద్ద భాషాపరమైన విభిన్నతను భారత్ కలిగి ఉండడం ఇందుకు నిదర్శనం. భాషాపరమైన ఈ విభిన్నత మన సమైక్యతకు అత్యంత మౌలిక ప్రాతిపదిక' అని మోడీ చెప్పారు. ఎన్‌సిపిఎస్‌పి అధినేత శరద్ పవార్,

మిగతా 8లో..

### కేసీఆర్ వల్లే రాయలసీమ

# ఎత్తిపోతలకు నీళ్లు

**ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవద్దు : నారాయణపేట సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

- 12 ఏండ్ల మోడీ, పదేండ్ల కేసీఆర్ పాలనపై చర్చిద్దాం రండి..
- మేం ఓడితే ముక్కు నేలకు రాస్తా.. మరి మీరు
- ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన చోట మేం పోటీ చేస్తాం..
- డేట్, ప్లేస్, సమయం చెప్పండి..
- నేనూ, మంత్రి దామోదర కలిసి చర్చకు వస్తాం..
- పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదు ?



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పన్నేండ్లుగా దేశాన్ని ఏలుతున్న మోడీ, కేసీఆర్ పదేండ్ల పాలన.. ఏడాది కాలంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజాపాలనపై చర్చకు సిద్ధమా..? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్‌ఎస్‌కు సవాల్ విసిరారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పాలన బాగోలేదని, గట్టిగా కొడతామని కేసీఆర్ అంటున్నారు. ఎవరి పాలన ఏంటో తేల్చుకుందాం. ప్లేస్, సమయం, తేదీ నిర్ణయించండి.. ఎవరెవరు వస్తారో చర్చలకు రండి. మా వైపు నేను, మంత్రి దామోదర కలిసి వస్తాం. చర్చల్లో మేం ఓడితే ముక్కును నేలకు రాస్తా' అని రేవంత్ అన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలో శుక్రవారం సుమారు రూ.వెయ్యి కోట్లతో వివిధ సంక్షేమ పథకాలను సీఎం ప్రారంభించారు. వికారాబాద్ దుంద్యాల మండలం పోలెపల్లి ఎల్లమ్మ జాతర సందర్భంగా పూజలు నిర్వహించారు. మహిళా సమాఖ్య భవనం, పెట్రోల్ బంక్, మెడికల్ కళాశాల మొదటి బ్లాక్ ప్రారంభం, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ తమది రైతు ప్రభుత్వం అని చెబుతూనే.. రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి.. ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. రైతులు ఉద్యమించి ప్రధాని మోడీ మెడ వంచి ఆ చట్టాలను వెనక్కి తిప్పికొట్టారని గుర్తు చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయని ప్రశ్నించారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా.. రాష్ట్రానికి నిధులు తీసుకురాలేకపోయారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదేండ్లపాటు అధికారంలో ఉండి.. పాలమూరు ఉమ్మడి జిల్లా నుంచి ఎంపీగా గెలిచి.. ఆ తర్వాత సీఎం అయిన కేసీఆర్.. తుమ్మిళ్ల, కల్వకుర్తి, నెట్టెంపాడు, జూరాల, పాలమూరు–రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ఎత్తిపోతల పథకాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేయకపోగా

మిగతా 8లో..



### పాలమూరు ప్రగతిపై

# పచ్చి అబద్ధాలు

- సిఎం రేవంత్ పైశాచిక భాషలో పిచ్చి ప్రేలాపనలు
- పాలమూరును ఎండగట్టిన పాపం కాంగ్రెస్, టిడిపిలదే
- రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా : హరీశ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అలవాటైన పైశాచిక భాషలో పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు ఆడారు, పి చ్చి ప్రేలాపనలు పేలారని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాలను ఎపి యథేచ్ఛగా తరలించుకపోతుంటే ఆ పడం చేతగాక, ఆయన చేతగాని తనాన్ని గుర్తు చేసిన తమ మీద రంకెలేస్తున్నారని ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. పాలమూరును ఎడారిగా మా ర్చిన పాపిష్టి పార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్‌లతో అనునిత్యం అంటకాగి పాలమూరుకు తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి అని, పాలు తాగి రొ మ్ము గుద్దిన చరిత్ర ఆయనది అని, అది చరిత్ర చెపుతున్న సత్యం అని వ్యా ఖ్యానించారు. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పె ట్టిండు రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు అని, ఆ చంద్రబాబుకు పాద సేవ చేస్తూ పాలమూరు ప్రయోజనాలను కాలరాచిన రేవంత్‌రెడ్డి పాపమే పాలమూరుకు శాపమైందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణలో ఓట్లడిగే మొఖం చెల్లక తమ పొత్తు కోసం జోలె పట్టింది నువ్వు, ఇప్పటికీ నెత్తికెత్తుకునే నీ ప్రియమైన తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి, పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్ అని చెప్పారు. పాలమూరును ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టిడిపిలది అయితే ఆ రెండు పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉందని అన్నారు. పోతిరెడ్డిపాడు పొక్క పెంచుతామన్నందుకే కదా దరిద్రపు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి తాము బయటకు వచ్చామని, నదీ

మిగతా 8లో..

### కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన

## మాజీ ఎంఎల్‌ఎ కోనేరు కోనప్ప

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇకపై ఏ పార్టీలో చేరకుండా స్వతంత్రంగా ఉంటానని ఆయన తెలిపారు. గతంలో బిఆర్‌ఎస్ నేత అర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యల వల్లే తాను బిఆర్‌ఎస్ పార్టీని వీడినట్లు ఆయన తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీని, కెసిఆర్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని ఆయన స్పష్టం చేశారు. తాజాగా జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. గతేడాది మార్చి 6వ తేదీన కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అంతకుముందు కోనప్ప 2014 ఎన్నికల్లో బిఎస్పీ నుంచి పోటీ చేసి నాటి బిఆర్‌ఎస్ అభ్యర్థి కావేటి సమ్మయ్యపై విజయం సాధించారు. ఎన్నికల తర్వాత అధికార బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అనంతరం 2018లో బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2023లో జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పాల్వాయి హరీశ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో తనపై బిఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బిఆర్‌ఎస్‌లో చేర్చుకోవడంతో అసంతృప్తికి గురైన కోనప్ప సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

# 50 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ స్కెచ్

- ఉచిత ఎల్‌ఆర్‌ఎస్ హామీ ఏమైంది?
- కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత
- ముస్లింలతో కూడిన బీసీ బిల్లును కేంద్రానికి పంపిస్తే వెనక్కి పంపుతాం: బండి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్) పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్లు దండుకునేందుకు స్కెచ్ వేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఎల్‌ఆర్‌ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలనుకుంటున్నారని నిలదీశారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేయాల్సిందేనని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లికి వచ్చిన సందర్భంగా సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు మాట్లాడిందేంటి?.. ఇప్పుడు



చేస్తున్నదేంటి అని నిలదీశారు. ముస్లింలతో కూడిన బీసీ బిల్లును కేంద్రానికి

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
22-02-2025
2

## ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరమని ఆదర్శ రైతు పాపారావు అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ ఆదర్శ రైతు పాపారావు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యకుమార్ మాట్లాడుతూ.. పీఎం శ్రీ గ్రీన్ స్కూల్ ఫీల్డ్ విజిట్లో భాగంగా పాపారావు సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించామన్నారు. పాపారావు విద్యార్థులకు తన వ్యవసాయ క్షేత్రంలోని వ్యవసాయం గురించి సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వల్ల నేల ఏలా సారాన్ని కోల్పోతుందనే విషయాలను తెలియచేశారన్నారు. నేల య ఒక్కసారాన్ని పెంచడానికి గోకృపామృతం, జీవామృతం, పంచగవ్య వ్యవసాయ పద్దతులపై విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించారని చెప్పారు. ఆయన వ్యవసాయ క్షేత్రంలో గల దాదాపు 50రకాల మొక్కలను, వారి 20ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని దర్శించి పంటలను పరిశీలించామన్నారు. మారుతున్న జీవనశైలికి ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరం అని ఆదర్శ రైతు పాపారావు విద్యార్థులకు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, రామ్, పద్మ, సంధ్య, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వర్ని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలకేంద్రంలోనీసత్యనారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డికి మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్ని ఏఎం సి చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా, పిఏసిఎస్ చైర్మన్ నామాల సాయిబాబు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నేమాని వీర్రాజు, రాష్ట్ర మైనార్టీ భారీ,సత్య నారాయణపురం మాజీ ఉపసర్పంచ్ కంది కృష్ణ ,బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నేమాని రఘు, మాజీ కో ఆప్షన్ సభ్యులు కరీం , బాలుసు

## బిచ్కుందలో నేను యువక కేంద్రం క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను బిచ్కుంద డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లో కూడా రాణిస్తే ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి ఆటలు కూడా తోడవుతాయి అలాగే ఆరోగ్యంగా , దృఢంగా ఉండొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఆటలాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలతో మానసిక ప్రశాంత సాదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ యువతరం ఆటల్లో ఉత్సాహం చూపిస్తూ ఫిట్ ఇండియాను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది నెహ్రూ యువ కేంద్రం అలాగే గ్రామీణ స్థాయి క్రీడాలను ప్రోత్సహించడానికి యువతకు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది. యువతకు తగిన బహుమతులను ప్రశంస పత్రాన్ని అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్,వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం స్పోర్ట్స్ ఇంచార్జ్ సంజీవరెడ్డి,అధ్యాపకులు రేవతి, రమేష్, సాయిలు, వెంకటేష్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం లోని సత్య నారాయణపురం బాలికల ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన పది మంది విద్యార్థులకు శుక్రవారం ఎస్బిఐ రీజినల్ మేనేజర్ మనోహర్ సైకిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక పాఠశాలను ఎంపిక చేసుకొని చదువులో ప్రతిభ కన బరిచిన పదిమంది విద్యార్థులకు ఎస్బిఐ ఆధ్వర్యంలో సైకిలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ని బ్రాంచ్ మేనేజర్ కిషోర్, డిప్యూటీ మేనేజర్ రామ్మోహన్, వర్ని ఎం ఈ ఓ సాయన్న ,విద్యార్థిని, విద్యార్థులు ,పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఈ ఎన్నికలు బిజెపి కార్యకర్తకు పునాదులు వేసే ఎన్నికలు

- ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలను గెలిపించాలి
- ప్రభావిత ఓటర్లతో వ్యక్తిగత పరిచయం పెంచుకోవాలి
- ఢిల్లీలో ఎగిరిన కాషాయం జెండాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎగరవేయాలి
- భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్
- హాజరైన తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, ఎంపీ అరవింద్ ధర్మపురి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అంజిరెడ్డి, కొమురయ్య లకు సంబంధించిన ఎన్నికలు మాత్రమే కాదని, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల భవిష్యత్తుకు పునాదులు వేసే ఎన్నికలని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఓ హెూటల్ లో జరిగిన ఉమ్మడి ఇందూర్, కరీంనగర్, అదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికల బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని, బిజెపి, తపాస్ బలపరిచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభావిత ఓటర్లను గుర్తించి వారితో వ్యక్తిగతంగా పరిచయం పెంచుకోవాలి. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకుని అభ్యర్థి గురించి అవగాహన కల్పించాలాన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతున్నాయని ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. ఢిల్లీలో మొదలైన విజయం గల్లీలో కాషాయ జెండా ఎగురావేసే వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్త అవిశ్రాంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎన్నికలు అంజిరెడ్డికి, కొమురయ్యకు చెందినవి కావని, ఈ ఎన్నికలు ప్రతి బీజేపీ కార్యకర్త భవిష్యత్‌కు పునాది వేసే ఎన్నికలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలిస్తేనే భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీకి బలమైన స్థానం ఏర్పడుతుందన్నారు. ఈ ఎన్నికలో మనం విజయపథాన్ని అందు కోవాలంటే ప్రతి కార్యకర్త కర్తవ్యభోదంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, కాటిపల్లి వెంకటరమణా రెడ్డి, పల్లె గంగారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక అంశాన్ని చక్కగా వివరించాలంటే మాతృభాష అవసరం

- సిర్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వీ. సత్యనారాయణ
- ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

మాతృభాషలో ఆలోచించే వ్యక్తి తన అభిప్రాయాలను స్పష్టంగా సూటిగా సమర్థవంతంగా వ్యక్తం చేయగలుగుతాడని, బాధను, దుఃఖాన్ని, ఆనందాన్ని, సంతోషాన్ని దేనినైనా చక్కగా చెప్పాలంటే మాతృభాష అవసరమని సిర్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటున్నప్పటికీ తెలుగు భాషను మర్చిపోవద్దని, తెలుగులో ఉండే మాధుర్యాన్ని, సొగసును అందుకోవాలని కోరినారు. ఈ సభలో తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ తెలుగు భాష అంటే కేవలం క్రియలతో అంతమయ్యే భాష మాత్రమే కాదని సామెతలు, పొడుపు కథలు, నుడికారాలు, పలుకుబడులు, జాతీయాలు వీటన్నింటిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ మాట్లాడే భాష తెలుగు అని, వీటన్నింటి మీద పట్టును సాధించి తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులందరూ గ్రహించాలని కోరారు. ఈ సందర్భంగా 100 కథాకార్డులను డాక్టర్ కాసర్ల తన సొంత ఖర్చులతో తయారు చేయించి సిర్పూర్ పాఠశాల గ్రంథాలయానికి బహుమతిగా అందించారు. ఆ తర్వాత విద్యార్థులకు జాతీయాలు, పొడుపు కథలు, సామెతలు, తెలుగు పద్యాలు మొదలగు వాటిలో పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఆర్యవైశ్య సోదరుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సోదరులు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఒక ఆర్యవైశ్య మహిళకు రేఖ గుప్తను ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బాన్సువాడ పట్టణంలోని ఆర్యవైశ్యులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాకాయలు పేలుస్తూ, మిఠాయిలు పంచారు. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గు డు గుట్ల అనిల్ కుమార్ గుప్త, బెజగం మాణిక్యం గుప్తా, తో పాటు బాన్సువాడ పట్టణంలోని ఆర్యవైశ్య సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

## రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. శుక్రవారం దంతాలపల్లి మండలంలో సాగులో ఉన్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను మేలైన యాజమాన్య పద్ధతులు తెలిపారు. ప్రస్తుతం రాబోయే వేసవి కాలంలో మామిడి తోటలలో, ఆయిల్ పామ్ తోటల్లో తీసు కోవాల్సిన జాగ్రత్త చర్యలు, వేసవి కూరగాయలు సాగు మరియు మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలు తెలియజేశారు. ఈ సందర్శనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరి యన్నతో పాటు బిందు సేద్య అధికారులు కిషోర్, ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ తో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు పరిక్షలు జరుగుతాయని, జిల్లాలో 9,302 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్దులు 4,392, రెండవ సంవత్సరం విద్యార్దులు 4,910 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి, ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్.డి.ఓలు కృష్ణవేణి, గణేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి అధికారి జి. శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి , మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ ఎన్. రవీందర్, పోస్టల్ అధికారి ప్రభాకర్ ఎన్.పి.డి.సి.ఎల్ అధికారులు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
22-02-2025
3

# కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం

- కీలక ఖనిజాలలో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం
- కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం
- జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వ రంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని, ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సైతం కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగు పెట్టడానికి సంసిద్ధమయిందని స్పష్టం చేశారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని వివరించారు. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సింగరేణి తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయం సమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుం దని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్ మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జిఎం కో-ఆర్డినేషన్ ఎస్డిఎం సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జిఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐఐటి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మహాశివరాత్రి సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో నేటి నుండి 27 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన గోడ ప్రతులను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, ఆలయ కార్యనిర్వహణ అధికారి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఉంటుందని అన్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తుల పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఈ ఉత్సవాలలో పాల్గొనే భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి, పిట్ల సత్యం నాయకులు దాము ,పట్టణ భివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, కోశాధికారి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు కమల భూమేష్, సింగం లక్ష్మణ్, కవిత సంజీవ్, ప్రధాన అర్చకులు గణేష్ మహరాజ్,పట్టణ ప్రముఖులు గంగాధరప్ప, ఎంబెల్లి గంగారం, ఆలయ అధికారులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని కెజిబివి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టళ్ళ లోని నిత్యావసర సరకులను, స్టోర్ రూం ను పరిశీలించారు. విద్యార్ధులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని అధికారులకు తెలిపారు. నిత్యావసర సరకుల సామాగ్రిని పంపిణీ చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్ధులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్ధులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా, విద్యార్థులందరూ 10 GPA సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తరచుగా ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని, ఒక్కొక్క విద్యార్థి పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించి, చుట్టూ పరిసరాల పరిశుభ్రత మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు. ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యసేవల ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్ష, ల్యాబ్ ను పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ తనిఖీలో స్థానిక మండలాల తహసిల్దార్ లు, మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలను విరమించుకోవాలి

- లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో అటవీ శాఖ అధికారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని, వెంటనే అటవీశాఖ అధికారులు పేదలపై దౌర్జన్యాలను విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం జన్నారం మండల శాఖ సమావేశం సిపిఎం నాయకుడు దాసండ్ల రాజన్న అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంకె రవి హాజరై మాట్లాడుతూ,జిల్లాలోని జన్నారం మండలంలో గత మూడు రోజుల క్రితం అటవీ శాఖ అధికారులు గడ్డం గూడెంలో పేదలకు చెందిన సుమారు 20 పైగా ఇండ్లను దౌర్జన్యంగా కూల్చివేసి, పేదలను రోడ్డు పాలు చేశారని దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో పేదలు, కూలీ నాలీ చేసుకుంటూ గత 30, 20 సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారని, అలాంటి వారిపై కనికరం లేని అటవీశాఖ అధికారులు జెసిబి, ట్రాక్టర్లతో వచ్చి ఇండ్లను కూల్చివేసి, పేదలను తీవ్ర పదజాల తో తిట్టి, కొట్టి అవమానపరచారని ఆరోపించారు. పేదలకు ఇల్లు కట్టించే బాధ్యత మాదే అన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, మరోపక్క ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్న చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంఘటనపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారులు పేదలపై ఇంత జులుం చేయడానికి సిగ్గుచేటు అని, వారు చేసిన అవమానాన్ని భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు ప్రయత్నించాడని, దీంతో అటవీ శాఖ అధికారులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అవగాహతమవుతుందన్నారు. ఇండ్లు కూల్చివేసిన ప్రాంతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దాడికి పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాట తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కనికరం అశోక్, దుంపల రంజిత్ కుమార్, కొండగొర్ల లింగన్న, అంబటి లక్ష్మణ్, ఆత్రం రాజు, రాజవ్వ, మౌనిక, టేకం రమేష్ లు పాల్గొన్నారు.

# నేర నిరూపణలో కీలకంగా సిసి కెమెరాలు

- మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నేర నిరూపణలో సిసి కెమెరాలు చాలా కీలకంగా పని చేస్తున్నాయని, ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులు సమానమని మందమర్రి సిఐ కే.శశిధర్ రెడ్డి తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పట్టణంలోని అంగడి బజార్ లో నెల రోజుల క్రితం సిసి కెమెరాల ఉపయోగం, అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించగా, కాలనీవాసుల సహకారంతో అంగడి బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన నాలుగు కమ్యూనిటీ సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన అంగడి బజార్ కాలనీ ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని తెలిపారు. ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాలతో వెంటనే తెలుసు కోవచ్చునని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాలతో ఈ మధ్యకాలంలో చాలా కేసులు ఛేదించడం జరిగిందన్నారు. కేసుల ట్రయల్ సమయంలో సైతం సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలి పారు. సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి, పోలీస్ శాఖకు సహక రించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడంతో నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన కాలనీ వాసులను సిఐ శశిధర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ ఎస్ రాజశేఖర్‌తో కలిసి సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్జీఓ సమావేశాన్ని జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో నిర్వహించు సమావేశానికి జిల్లాలోని టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, ప్రాథమిక సభ్యులు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమస్యల సాధనలో భాగంగా అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ శనివారం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా టీఎన్జీవో సభ్యులు అందరూ పెద్దఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ ,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, టీఎన్జీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, అంజయ్య, నరేందర్, సంయుక్త కార్యదర్శి సునీత, పద్మలత ప్రభు, రవికిరణ్, పబ్లిసిటీ కార్యదర్శి యూసఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, సంజీవ్, ప్రణవానంద్ లు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించండి

మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని పలు గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే విధానంతో పంటల నమోదు చేస్తున్నామని, రైతులు డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించి, సర్వేలో భాగస్వామ్యం కావాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని నార్లాపూర్ గ్రామంలో రైతులకు వరిలో కాండం తొలుచు పురుగు నివారణపై, వరి మొగి పురుగు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సిఐటియును కార్మికులు మరింత ఆదరించాలి

చేరికలతో ప్రత్యామ్నాయంగా బలపడుతున్న సిఐటియు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఏరియాలోని ప్రతి గని నుండి స్వచ్ఛందంగా కార్మికులు సిఐటియు లో చేరుతూ, యూనియన్ ని మారింత బలోపేతం చేస్తున్నారని, అవినీతి, పైరవీలకు తావు లేకుండా, నిజాయితీగా యాజమాన్యంపై పోరాడుతున్న సిఐటియు ను కార్మికులు మరింత ఆదరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు కోరారు. శుక్రవారం ఏరియాలోని కాసీపేట 1 గనిపై నిర్వహించిన కార్యక్రమంలో గనికి చెందిన అమీర్, నవీన్ అను ఇరువురు కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, కార్మికుల సొంతింటి కలపై సిఐటియు చేస్తున్న పోరాటాలతో పాటు ఏరియా సమస్యలు, ఇతర సమస్యలపై ప్రధాన ప్రతిపక్షంగా సిఐటియు చేస్తున్న ఆందోళనలు గమనిస్తున్న కార్మికులు, సొంతింటి కల పోరాటంలో తాము సైతం భాగస్వామ్యం కావాలని యూనియన్ లో చేరడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో గనులపై బాటా కంపెనీ బూట్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చిన నాయకులు, నేడు పాత కంపెనీకీ చెందిన బూట్లే ఇస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నాగవెల్లి శ్రీధర్, కందుగుల రమేష్, ఏరియా సీనియర్ నాయకులు అలవల సంజీవ్ లు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ ఆలయాన్ని దర్శనం చేసుకున్న ఎస్ఐ ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రం లో లక్ష్మమ్మ ఆలయంలో మాజీ చైర్మన్ తాన్ సింగ్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొత్త విగ్రహాలు ప్రతి ష్టపనా చేశారు. అనంతరం తాన్ సింగ్ ఆధ్వర్యంలో బీర్మల్ కుమారులు అమ్మవారి 9 మేకలు బలిదానం ఇచ్చి మొక్కు చెల్లి చుకున్నారు. ఈ శుభ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు ఆహ్వా నించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది బంతిలాల్, ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
22-02-2025



# పట్టభద్రులు అంతా ఏకమై కాంగ్రెస్ చీకటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి







● నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అంతా ఐకమై కాంగ్రెస్ చీకటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ఖలీల్ వాడి లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు గాలికి వదిలి రిటైర్డ్ బినిఫిట్స్ కూడా సరిగా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగతతో యువత ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు పరిమితం అవుతుంటే మరో వైపు రిటైర్మెంట్ కాల పరిమితి పెంచుతు ఉద్యోగులపైన భారం పెంచుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. అదేవిధంగా 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగుల పక్షాన 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి ఉద్యమం చేపడితే అరెస్టులు, లాఠీ ఛార్జ్ లు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 6వేల కోట్ల పైచిలుకు ఫీ రేంబర్స్మెంట్ బకాయిల కారణంగా నేడు పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు, గ్యారంటీలు, డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటి కూడా అమలుచేయకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమైపోయాయి అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చాకే పట్టభద్రులను ఓటు అడగాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ చీకటి పాలనకు బుద్ధి చెప్పాలంటే మేధావులు అంతా ఏకం కావాలని ప్రశ్నించే గొంతుకులైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, సెక్రటరీ భోజగౌడ్, ట్రెజరర్ ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

● హెల్త్ కార్డులు, కార్పొరేట్ దవాఖానాల్లో నగదు రహిత చికిత్సకు కృషి
● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరూ తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు, పాత పింఛను పునరుద్ధరణ కొరకు కృషి చేస్తనన్నారు. అదే విధంగా కేజీబీవీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించుటకు కృషి చేస్తానన్నారు. ఏంటియస్ తర్వాత టైం స్కెల్ ఇప్పించెందుకు, 12 నెలల జీతం ఇప్పించెందుకు, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇప్పించడం తన ధ్యేయమన్నారు. తన ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ఆయన గుర్తు చేశారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలంటే, అదేవిధంగా ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుకై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటే తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఇంచార్జ్ గైని గంగాధర్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సింగడే పండు, జగన్మోహన్, లక్మి యాదవ్, విద్యాసాగర్, కృష్ణ యాదవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించాలి





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పిల్లల్లో చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించేలా చూడాలని జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ జి సంజీవ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలో విద్యను పెంపొందించడంతోపాటు వారిలో నైతిక విలువలు పెంపొందించేలా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య యాజమాన్యం కేవలం విద్యనే కాకుండా పిల్లల్లో నైతిక విలువలను సైతం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి, అనంతరం తల్లిదండ్రులపై వారి కున్న ప్రేమను చాటారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డీన్ సతీష్, మధు, జ్యోతి, విశాల, శ్రీజ, ప్రైమరీ, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు సౌజన్య, పల్లవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ యాక్టింగ్ పదోన్నతులు వెంటనే భర్తీ చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలో పెండింగ్ లో ఉన్న యాక్టింగ్ పదోన్నతులను వెంటనే భర్తీ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఎస్ఓటు జి ఎం విజయ్ ప్రసాద్ కు యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరం సెప్టెంబర్ లో భర్తీ చేసిన యాక్టింగ్ పదోన్నతులకు డిసెంబర్- 2023 మస్టర్ల ప్రాతిపదికన తీసుకొని, భర్తీ చేయడం జరిగిందని, అందులో చాలామంది యాక్టింగ్ మస్టర్లు లేక అర్హులు కాక సదరు యాక్టింగ్ పోస్టులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న యాక్టింగ్ పదోన్నతులను డిసెంబర్-2024 మస్టర్ల ప్రతిపాదికన తీసుకొని భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా కొత్త ఖాళీలను సైతం డిసెంబర్-2024 వరకు జోడించి, అన్నీ కలిపి భర్తీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు సందీప్,రాజ్ కుమార్, కుమార్ యాదవ్, మహేందర్, గట్టు నరసయ్య లు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌విఐ నాయకులే ఎమ్మెల్సీ అభ్యర్థిగా భావించి పని చేయాలి

● ఎమ్మెల్సీ ఎన్నికల మండల కమిటీల నియామకం పూర్తి
● రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వివేక్ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఎన్ ఎస్ యు ఐ నాయకులే తమ తమ పరిధిలో ఎమ్మెల్సీ బరిలో దిగిన అభ్యర్థిగా భావించి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేయించే విధంగా పనిచేయాలని, ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో కమిటీల నియామకం ప్రక్రియ పూర్తయిందని ఎన్ ఎస్ వి ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వివేక్ స్వామి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్ తో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వివేక్ స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పలువురు ఎన్ ఎస్ యు ఐ నాయకులను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నియోజకవర్గ, మండల స్థాయి కోఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందనీ, నిజామాబాద్ జిల్లాకు ఇంతకు ముందు ఎన్ఎస్యుఐ ఇంచార్జిగా రావడం జరిగిందని, జిల్లా నాయకులతో ఎంతో మంచి సంబంధం ఉందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా నియోజకవర్గ ఇంచార్జి లను,మండల కమిటీలను కూడా నియమించామన్నారు.కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంస్థగా పార్టీ ఏ ఆదేశం ఇచ్చినా ఎలా నిర్వహించాలి అనే విషయంపై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు వారే అభ్యర్థిగా భావించి ప్రతి పట్టభద్రుని వద్దకు వెళ్లి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేయించాలని ఎన్ యు ఐ బలంగా పనిచేసినప్పుడే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించగలం అన్నారు. విద్యార్థి అనుబంధ సంస్థగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ ఎస్ యు ఐ కీలక పాత్ర పోషించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, వరుణ్, నికిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# 23న గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు ఫిబ్రవరి 23న టీజీ సెట్ నిర్వహించనునట్లు లక్షెట్టిపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ కె రమా కల్యాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. లక్షెట్టిపేట్ గురుకుల పాఠశాలలో నిర్వహించు టిజి సెట్ కు ఐదవ తరగతి పరీక్ష కొరకు 340 మంది, ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు 340 మంది చొప్పున 680 మంది పరీక్షకు హాజరు కానున్నారన్నారు. పరీక్ష నిర్వహణ కొరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు నీలిరంగు, నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నులు, పరీక్ష ప్యాడ్ ను పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

# బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

● మార్చ్ 24, 25 తేదీలలో జరిగే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలి
● డిజిఎస్ లు ఎన్. వీ. రమేష్, రాజు పిలుపు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాక్ ఉద్యోగులంతా కలిసి జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్ ఎస్బిఐ బ్రాంచ్ ముందు నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో మార్చ్ నెల 24, 25 తేదీల్లో నిర్వహించబోయే నిరవధిక సమ్మె ముందస్తు చర్యల్లో భాగంగా విధులు పూర్తి చేసుకున్న అనంతరం ఈ విధంగా నిరసన తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి జి ఎస్ లో అవార్డు స్టాఫ్ యూనియన్ ఎమ్. వీ. రమేష్, ఆఫీసర్స్ యూనియన్ రాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్ ఎస్బిఐ బ్రాంచ్ ఎదుట ఉద్యోగుల నిరసన తెలిపారు. ఇందులో ప్రధానంగా బ్యాంకు సిబ్బందికి ఐదు రోజులే పని దినాలు అమలు చేయాలని, గ్రాట్యూటి రూ.25లక్షలకు పెంచాలని, శాశ్వత ఖాళీలు భర్తీ చేయాలని, ఉద్యోగులపై దౌర్జన్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులపై విధిస్తున్న ఆదాయపు పన్ను సంబంధిత బ్యాంకు యాజమాన్యాలే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు ఎఫ్ డి యు ప్రతినిధులు ఎం. వి. రమేష్, ఏ. గురునాథ్, ఎస్. ప్రమోద్ కుమార్, టీ. శ్రీనివాస్, సుధాకర్, సునీల్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఆర్ఏఎఫ్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బోధన్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ హకీంపేట్ సికింద్రాబాద్, డిప్యూటీ కమాండెంట్ వీరేంద్ర కుమార్ యాదవ్, బోధన్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్, హెడ్ పోస్ట్ ఆఫీస్ ,రెంజల్ బేస్, నిఖిల్ దాం, శక్కర్ నగర్ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శక్కర్ నగర్ లోని బాలుర గిరిజన వసతి గృహంలో విద్యార్థులకు ఆర్ఏఎఫ్ లో ఉపయోగించే పరికరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమాండెంట్ వీకే యాదవ్ ,ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే భారతదేశానికి భావి భారత పౌరులనీ దేశ రక్షణకు ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా నిలిచి తల్లిదండ్రుల, గురువుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. దేశ రక్షణ కొరకు ఆర్మీలో సైనికుడు ఎలా కష్టపడుతున్నారో, దేశ ప్రజల రక్షణ కొరకై అనునిత్యం సైనికులు పోరాడుతున్నారని అన్నారు. సైనికులు రక్షణ కొరకై ఉపయోగించే ఆయుధాల గురించి, ఇతరులు దాడి చేస్తే తనను తాను ఏ విధంగా రక్షించుకుంటారో, అలాగే ఇతరులపై దాడి చేయాల్సివస్తే ఆయుధాలను ఎలా ఉపయోగిస్తారు అనే దానిపై విద్యార్థులకు ఆయుధాలను చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ,రూరల్ సిఐలు వెంకట్ నారాయణ, విజయ్ బాబు, పోలీస్ సిబ్బంది,ఆర్ఏఎఫ్ సిబ్బంది, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
22-02-2025
5

# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- బ్యాలెట్ బాక్సుల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నిజామాబాద్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులు సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయం వీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు



బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు.

### పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో మాట్లాడుతూ.. ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. బ్యాలె ట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులను, మెటీరియల్ ను పీ.ఓ, ఏ.పీ.ఓలు తమ వెంట కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు చేర్చాల్సి ఉంటుందని, వారితో పాటు సూక్ష్మ పరిశీలకులు కూడా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా జాగరూకతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ ముగిసిన మీదట సాధ్యమైనంత త్వరగా బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, అదనపు డీసీపీ కె.రామచంద్రారావు, ఏ.సీ.పీ రాజవెంకటరెడ్డి, డీటీడబ్ల్యుఓ నాగూరావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిరుపేద కుటుంబానికి చెందిన ఉమాకాంత్ అనే వ్యక్తి అంత్యక్రియలకు మీ కోసం మేము సేవా సంస్థ ప్రతినిధులు ఆర్థిక సహాయాన్ని అందించి దాతృత్వాన్ని చాటారు.ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన ఉమాకాంత్ అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. మృతుడి కుటుంబం బీదవారు అని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోలా ఇంద్ర కరణ్ మరియు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంజనీ కుమారులు రఘుపతి లక్ష్మయ్యకు సమాచారం అందించారు.ఆయన వెంటనే గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబానికి 8000 రూపాయలను అందజేశారు.గ్రామ పెద్దలు బాధిత కుటుంబ సభ్యుల తరపున మీ కోసం మేము సేవా సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గ్రామ పెద్దలు నవీన్,విజయ్,నిరడి రవికుమార్,సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల లింగస్వామి, ఎండి అక్బర్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు(వెల్డింగ్ షాప్) వెంకటేష్ - పుష్పలత దంపతుల కుమారుడు కిరణ్ కుమార్- లావణ్య(శివాని)ల వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్, ఫంక్షన్ హాల్‌లో వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ఎండి అక్బర్ అలీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వందనపు రమేష్, అంతటి స్వామి, చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు, సింగం కృష్ణ,కొల్లూరి నవీన్, చిలువేరు వెంకటేష్ చిలివేరు మారుతి తదితరులు పాల్గొన్నారు

# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్‌లపై కఠిన చర్యలు తప్పవు

### రికార్డు, కోట్లను నమోదు చేయని స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఉండదు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లు చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశము డిఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగ అని తెలియజేస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయాన్నారు. మెడికల్ షాపుల్లో అబార్షన్ కోసం వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే విక్రయించ రాదని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేనిచో వారికి రిజిస్ట్రేషన్ కానీ, రినెవల్స్ కానీ చేయడం జరగదన్నారు. అదేవిధంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను పిసిపి ఎన్డిటి చట్టంపై, భ్రూన హత్యలపై, ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటి బచావో బేటి పడావో పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే



అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో, ఐకెపి, మెప్మా, డిఆర్డిఏ నెలవారి సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ సమావేశంలో నూతనంగా స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు, స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కోసం రెండు దరఖాస్తులు రావడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ డాక్టర్ ద్వితీ, పిల్లల వైద్యులు డాక్టర్ పి. ప్రసన్న, గైనకాలజిస్ట్ డాక్టర్ బి. బిందు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుప్రియ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, ఆరోగ్య చైతన్య వేదిక నుంచి ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుంచి మాధురి, డెమో నాగలక్ష్మి, డిహెచ్ఈ జి. వేణుగోపాల్, దేవేందర్ పాల్గొన్నారు.

## పుట్టపాక కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, పుట్టపాక ప్రీమియర్ లీగ్ ( పి పి ఎల్-1) గా పుట్టపాక లైన్స్ టీమ్ సహకారంతో నిర్వహించారు. ఈ టోర్న మెంట్ కు బహుమతుల స్పాన్సర్ గా గజం సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నారు ఇట్టి కార్యక్రమంలో బహుమతుల ప్రధానోత్సవానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.నోముల మాధవరెడ్డి గంజి కృష్ణయ్య గజం సత్యనారాయణ జెల్ల మార్కండేయ దేప ప్రవీణ్ రెడ్డి పిట్ట క్రిష్ణ గంజి వెంకటేశం పెంబల్ల క్రిష్ణ పగిడిమర్రి భావనాఋషి చిట్టిప్రోలు నాగరాజు బోల్లెపల్లి లక్ష్మణ్ పిట్టబాస్కర్ పిట్ట సుధాకర్ దామర్లవాసు గజం ప్రభు గూడ పవన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దూడలపై చిరుత దాడి..

- భయాందోళనకు గురవుతున్న ప్రజలు..
- ఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు..
- అప్రమత్తంగా ఉండాలని సూచన..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దూడలపై ఓచిరుత దాడి చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం అబ్బాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.నవీపేట్ మండలం అబ్బాపూర్ (ఎం) గ్రామ శివారులో బిల్లెడగా అబ్బన్న చెందిన పొలం కొట్టంలో కట్టిన రెండు దూడలు గాయాలతో చనిపోయాయి.దీంతో అనుమానముతో ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేయగా రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ బీట్ ఆఫీసర్ వచ్చి పరిశీలించారు. చిరుత పులి ఆనవాళ్లు కనిపించాయని వారు నిర్ధారించారు. దూడలకు వెటర్నరీ డాక్టర్తో శవపంచానామా చేయించారు.చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ మాట్లాడుతూ...రాత్రిపూట అటవీ ప్రాంతం వైపు ఒంటరిగా ఎవ్వరూ వెళ్లొద్దని ప్రజలకు సూచించారు. చిరుతను పట్టుకోవడానికి బోను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షునిగా షేక్ సర్దార్

### కార్యదర్శిగా భట్టు రాజేంద్ర నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ సర్దార్ హుస్సేన్, భట్టు రాజేంద్ర నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు సమక్షములో ఖానాపురం హవేలి నూర్ రెసిడెన్సిలో జిల్లా జనరల్బాడి సమావేశము నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి పార్టీ నిర్మాణంలో భాగంగా ఈ సమావేశంలో పార్టీ మండల, డివిజన్, అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం నగర అధ్యక్షులుగా బెల్లంకొండ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ మహ్మద్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం ఉక్కు కర్మాగారము నిర్మించాలని ది.24.02.2025న జరిగే అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు తెలుపుతుందని అలాగే అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని తీర్మానించడం జరిగినది. అలాగే తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటిస్థలం కేటాయించాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సమా వేశములో తీర్మానించినారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ నూతన కార్యవర్గం అందరూ పార్టీ కొరకు శక్తి వంచన లేకుండ కృషిచేయాలని పార్టీ నిర్మాణముపై దృష్టిపెట్టి ప్రజా సమస్యలను పరిష్కారాల కొరకు పనిచేయాలన్నారు. బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన, నూతనంగా ఎన్నికైన తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్షులుగా ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎల్.సి, ప్రొ.కోదండరామ్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొపగాని శంకర్ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఎదుగుదలకు, కృషిచేస్తామని పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని పార్టీ బలోపేతంపై దృష్టి పెడతామన్నారు.

## ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహాయ సహకారాలు అందిస్తాం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో అమలు చేయనున్న మైగ్రేషన్ మల్టీ పార్టనర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమం అమలు విషయమై కేంద్ర ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం, పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేయాల్సిన విధానం, యూఎన్ఓ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందించే తోడ్పాటు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలియజేశారు. వారి స్థితిగతులలో మార్పును ఆశిస్తూ అమలుచేయ సంకల్పించిన పైలెట్ ప్రాజెక్టును జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. పూర్తి పారదర్శకంగా ఈ కార్యక్రమం అమలయ్యేలా చూస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, పశు సంవర్ధక శాఖ అధికారి జగన్నాథ చారీ, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఏ.డీ.ఏ ప్రదీప్ కుమార్, సిరికొండ, ధర్పల్లి ఏ.ఓలు నర్సయ్య, వెంకటేష్, యూఎన్ఓ ప్రతినిధులు జగన్మోహన్, డాక్టర్ లిస్సీ జోసెఫ్, వాసం స్వచ్ఛంద సంస్థ ప్రతినిది అనిల్ ఉప్పలపాటి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పని ఉందని చెప్పి తన భర్తను ఎడపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీసుకెళ్లాడని,అంతలోనే అతనికి గాయాలయ్యాయని,ఆసుపత్రికి తీసుకెళ్లితే చికిత్స పొందుతూ మృతి చెందాడని ఆరోపిస్తూ ఎడపల్లి గ్రామానికి చెందిన పెంటోళ్ల వసంత అనే మహిళ పిర్యాదు చేసారని ఎడపల్లి పోలీసులు తెలిపారు.ఈ మేరకు ఈనెల 18న ఎడపల్లి గ్రామానికి చెందిన పెంటోళ్ల శంకర్ (43)అనే వ్యక్తిని పనిఉందని చెప్పిఅదే గ్రామానికి చెందిన శంకర్ మిత్రుడు సాలూర రమేష్ అనే వ్యక్తి బైక్ పై తీసుకెళ్లాడని పేర్కొన్నారు.ఈ



క్రమంలో అదేరోజు రాత్రి సమయంలో జాన్కంపేట్ శివారులో శంకర్ కింద పడిపోయాడని శంకర్ భార్యకు ఫోన్ చేయగా పెంటోళ్ల వసంత హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్ళి చూడగా అపస్మారక స్థితిలో ఉన్నాడని అతనిని ఇంటికి తీసుకెళ్ళగా పరిస్థితి విషమించడంతో బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈమేరకు ఆసుపత్రిలో శంకర్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని, మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మెదక్,నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 27న జరగనున్న శాసనమండలి ఎన్నికల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో షామియానా, త్రాగునీరు, ఫర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, వయోవృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల కొరకు ర్యాంప్లు, దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్ ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఫిబ్రవరి 25 లోగా ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేయాలని, ఎన్నికల ప్రక్రియ సజావు సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, పోలింగ్ రోజున పాటించవలసిన నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను బందోబస్తు మధ్య రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రానికి తరలించేందుకు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,




ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాలు ఇతర అన్ని అంశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అధికారుల సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఎన్నికల పర్యవేక్షకులు ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి(ఎల్ ఓ సి ) అందజేత

## పేదలకు చేయూత ముఖ్య మంత్రి సహాయానిధి : బండి రమేష్, జీవీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజక వర్గంవివేక్ నగర్ డివిజన్ నివాసం ఉంటున్న వనరస. యాదగిరి సన్ /ఆఫ్ వి.సీతారాములు వయస్సు 50 సంవత్సరాలు, మొకాళ్ళ నొప్పితో పంజాగుట్ట లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వైద్యులు మోకాలికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించారు. వారి మనవరాలు కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయ ంలో సంప్రదించగా కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా( ఎల్ ఓ సి ) రూ .150000/ (లక్ష యాభై వేల రూపాయలు)మంజూరు అయినవి...ఆ ఎల్ ఓ సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు చేతుల మీదగా యాదగిరి మనవరాలు రీతుకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రీతు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# కుల గణనలో రజకుల జనాభా తక్కువగా చూపించడం తీవ్రంగా ఖండిస్తున్నాం

## కామారెడ్డిలో రజక ఓటర్లను సగానికి కుదించడం దేనికి సంకేతం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



తెలంగాణ రాష్ట్రంలో రజక కులస్తుల జనాభా బీసీల్లో 4వ స్థానంలో ఉన్నట్లు గతంలో చూపించడం జరిగింది. కాని ఈ ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో జనాభాను మరియు ఓటర్లను సగానికి కుదించడంలో ఆంతర్యమేమిటి ప్రభుత్వం తెలపాలని గోపి రజక అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి లిజిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లాలో 4 నియోజకవర్గాలలో దాదాపుగా 50 వేల ఓటర్లు గతంలో ఉంటే ఈ ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో సగం చూపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్ళీ రీ సర్వే చేస్తున్నప్పుడైన సరైన లెక్కలతో మాకు న్యాయం చేయాలని అదేవిధంగా మా స్థానం ఎంటో చెప్పాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ..సరైన లెక్కలు చూపించి స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం మాకు సీట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్,రాచమల్లు రాజశేఖర్ జిల్లా సీనియర్ నాయకులు కోటని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలి

## ఆధార్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్యరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని యుఐడిఏఐ (ఆధార్) డిప్యూటీ డైరెక్టర్ చైతన్యరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో వర్చువల్ విధానం ద్వారా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జనవరి-2025 నాటికి 15 వేల 953 మంది 0-5 సంవత్సరాల పిల్లలు, 99 వేల 769 మంది 5-18 సంవత్సరాల బాలబాలికలు, 5 లక్షల 8 వేల 373 మంది 18 సంవత్సరాల పైబడిన వారికి ఆధార్ కార్డు జనరేట్ చేయడం జరిగిందన్నారు. పిల్లలు జన్మించినప్పుడు వెంటనే సంబంధిత ఆసుపత్రిచే జనన ధృవీకరణ పత్రం తీసుకోవాలని, ఆసుపత్రులలో పిల్లలకు టీకాలు వేసే సందర్భంలో ఆధార్ కిట్ ద్వారా ఎన్రోల్మెంట్ ను ప్రోత్సహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, ఆధార్ కార్డు



లేని వారు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మీ-సేవ కేంద్రాలలో జనన ధృవీకరణ పత్రం జారీ సమయంలోనే ఆధార్ నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా 61 ఆధార్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ 5 సంవత్సరాల వయస్సు కంటే ఎక్కువగా ఉన్న పిల్లలు 26 వేల 343, 15 సంవత్సరాలు పైబడి 26 వేల 58 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చూడాలని, డూప్లికేట్ క్రింద తిరస్కరించబడిన వాటిని యుఐడిఏఐ కు సిఫారసు చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో మెగా శిబిరాలు నిర్వహించి, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఫిర్యాదులు పరిష్కరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జనన ధృవీకరణ పత్రాల జారీలో ప్రత్యేక శద్ధ వహించాలని, ఆధార్ కార్డులో జనన తేదీ మార్పులో జనన ధృవీకరణ పత్రానికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జనన ధృవీకరణ పత్రం లేట్ రిజిస్ట్రేషన్ కొరకు మీ-సేవ నుండి తహశీల్దార్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత ఆర్డిఓ పరిధిలో దరఖాస్తును పరిశీలించి, నిబంధనల మేరకు ధృవీకరణ పత్రం జారీ చేయాలని సూచించారు. ఆధార్ సంబంధిత గ్రీవెన్స్ పై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించండి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జువ్వడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మొదటి ప్రాధాన్యత వుట్కూరి నరేందర్ రెడ్డి గారికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించవలసిందిగా పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎయంసి డైరెక్టర్ బాబా, మండల యూత్ అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు వినయ్, గ్రామ అధ్యక్షులు భూమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్, NSUI ఉపాధ్యక్షులు మోహన్, భాను, సంజిత్, ఉమేర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన నల్ల పోచమ్మ ప్రతిష్ట మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని బేతాళ స్వామి కాలనీలో గల బేతా స్వామి ఆవరణలో నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది .మూడు రోజుల పాటు ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఉండగా మొదటి రోజు ఉదయం పుణ్యా వచనం, గణపతి హోమం, బాన్సువాడ ప్రధాన పూజారి జపాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆగస్టశాస్త్రినేతృత్వంలోప్రారంభించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. మొదటి రోజు అన్నదాతగా అచ్చుకట్ల జీవన్ నిలిచారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు రమేష్ ,బాలకృష్ణ. బసవరాజ్, గాజుల రాజులు,రవి. కట్టేలహనుమాన్లు. విట్టల్, చందుర్ నారాయణ, కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి దుర్గామాత ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల రాజు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయి..

## 32 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీస్..

## సీపీ అవినాష్ మొహంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేత్రుత్వంలో ఇటీవల నిర్వహించిన సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటు చేసిన 32 సీసీకెమెరాలను శుక్రవారం సైబరాబాద్ పోలీస్కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీస్ బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీస్, బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు తోకలసి శుక్రవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మొహంతి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై బాలానగర్ పోలీసులు అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను, ప్రత్యేక




కార్యక్రమాలు ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తున్న బాలానగర్ సిఐ నర్సింహా రాజును ఈ సందర్భంగా సీపీ అభినందించారు. సమాజ భద్రతలో భాగంగా ప్రతి కాలనిలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు, డిఐ నాగిరెడ్డి, ఎస్ఐలు రాంనారాయణ్, సరళ, హాజీ మియా, ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శంకరయ్య, దుర్గ, ఆంజనేయులు, రవికుమార్, నాగభూషణం, నాంచారమ్మ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరించి ఓట్లు వేయించాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో శశిరేఖ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికపై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమములో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్ర శేఖర్, మండల అధ్యక్షులు తోట అరుణ్ ,నరోజి గంగారాం, బందే సంజీవులు, పార్వతి ప్రవీణ్, పత్తి లక్ష్మణ్, నాగేందర్ సంజీవ్ రెడ్డి, నితిన్, అడపా సాయిలు ,కర్కే అశోక్, సంగయ్య, మహేబూబ్, రానం పల్లి శంకర్, ఖుస్రో నిసార్, గోపాల్రావు ,రమేష్ ,ఖాదర్ ,కార్తీక్ , , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలో పాల్గొన్న కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం దామరాజ్య గ్రామం సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి తల్లి శుక్రవారం అనారోగ్య కారణంగా మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ కమలాకర్ రెడ్డి ఇంటికి వెల్లి, ఆయనను పరామర్శించి, ఓదార్చి ,మృతికి గల కారణాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ,వ్యక్తం చేశారు. ఆమె లేని లోటులు తట్టుకునే శక్తి, యుక్తులు, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని మనసారా వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులున్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసినా కాంగ్రెస్ ఖాతాలోకే

- వీళ్ళు విద్యావేత్తలు కాదు, విద్యా వ్యాపారవేత్తలు
- తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వీరెవరు పోరాటం చేయలేదు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు గాని, నరేందర్ రెడ్డి కి గాని ఓటు వేస్తే అది నేరుగా రేవంత్ రెడ్డి ఖాతాలోకి వెళ్తుందని ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే కార్పొరేట్ అభ్యర్థులు డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్నవారే అని సర్దార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసినా కాంగ్రెస్ ఖాతాలోకే పోతుందని చెప్పారు. ఉద్యమకారుడిగా అరెస్టులకు అదరకుండా బెదిరింపులకు బెదరకుండా ఇన్నేళ్లుగా ప్రజాక్షేత్రంలో అండగా నేనున్నని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు కలిసి ప్రసన్న హరికృష్ణను బీఆర్ఎస్ పార్టీలో చేరమని పంపించారని, తనకు బీ ఫాం రాకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. నాలుగు నెలల క్రితమే మంత్రి పొన్నం ప్రభాకర్.. ప్రసన్న హరికృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వద్దని చెప్పిన వీడియో వైరల్ గా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో ప్రసన్న హరికృష్ణకు ముందునుంచే సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం, పుస్తకాల వ్యాపరం, స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు నిరసనలు చేశారా అని ప్రశ్నించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల ఆశీర్వాదంతో నేను పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో విజయం సాధించానని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరగట్లేదని, తన పై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని, నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశారని, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే vnrmlc.com అనధికార వెబ్‌సైట్‌పై భారత ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేశానని చెప్పారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు, ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని www.vnrmlc.com అనే వెబ్‌సైట్, వారి పేరు, మొబైల్ నంబర్‌ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు జాబితాను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు. ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది, గుర్తింపు చౌర్యం, ఎన్నికల మోసం, రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు. ఈ వెబ్‌సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు, మొబైల్ నంబర్, చిరునామా, వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుందని, వెబ్‌సైట్ ఈసీలు లేదా సీఈఓ తెలంగాణ నుంచి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు. ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ప్రమేయం వల్లే ఓటరు జాబితా వివరాలు లిక్ అయ్యిందని పేర్కొన్నారు. www.vnrmlc.com చట్టబద్ధతను పరిశోధించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు. ఓటర్ల గోప్యతను కాపాడేందుకు, ఎన్నికల సమ గ్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నా స్పందించలేదన్నారు. విద్యావంతులనీ చెప్పుకుంటూ పోటీ చేస్తున్నవారు విద్యావేత్తలు కాదని.. విద్య వ్యాపారవేత్తలు అని ఆరోపించారు. విద్యార్థి దశ నుంచే ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని ... మేయర్ గా, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా అనేక పథకాలకు శ్రీకారం చుట్టనని పేర్కొన్నారు. ఒకరూపాయికే అనేక అభివృద్ధి పథకాలకు పెద్దపీట వేశామని అన్నారు. కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకానికి శ్రీకారం చుట్టనని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి బట్టలు తెల్లబట్టలు రాజకీయాలకు రాలేదని, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ కోసమే తన జీవితాన్ని దారపోసానని అన్నారు. ఉద్యోగానికి రాజీనామా చేస్తే ఎన్నికల్లో పోటీ చేసే అవసరం ఏముంది..? ఇన్నేళ్లుగా అభ్యర్థులకు ప్రజాసేవ గుర్తులేదా అని మండిపడ్డారు. కరోనా సమయంలో ఏ ఒక్క నాయకుడు మీకు సహాయం చేశారా..? ఇప్పుడే మీకు గుర్తుకు వచ్చారా అని అన్నారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం ఇస్తే ప్రశ్నించే గొంతుకనై గళమెత్తి పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతానని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా 317 జీవో బాధితులకు అండగా ఉంటానని, ప్రతిఒక్క పట్టభద్రులకు కేవలం ఒక రూపాయికే తోనే ఐదు లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని స్వయంగా అందజేస్తున్న అని హామీ ఇచ్చారు. కేవలం ఎన్నికల పేరుతో పట్టభద్రులను మభ్య పెట్టి మోసం చేస్తారని హెచ్చరించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 11 పై తనకు మొదటి ప్రాధాన్యత (1) ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి, కోమటిరెడ్డి, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజు గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అజహరుద్దీన్, జన్ ఉద్యం కాన్సుమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, ఉద్యమకారుడు రాము యాదవ్, సూర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీని పరామర్శించిన సూర్యాపేట జిల్లా సీనియర్ జర్నలిస్టులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ మేకా నాగేశ్వరా రావు సతీమణి నూతన్ ఫ్లవర్ సోమవారం సాయంత్రం ఎల్.బి నగర్ కామినేని అస్పత్రిలో తుదిశ్వాస విడిచిన సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్టులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్, జిల్లా కార్యదర్శి బుక్క రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ ఇసి సభ్యులు నాయిని శ్రీనివాసరావు, పాల్వాయి జానయ్య మరియు కోదాడ డిఎస్పీ శ్రీకాంత్ రెడ్డి లు హైదరాబాద్ లోని వారి నివాసంలో ఏఎస్పీ ని పరామర్శించి, నూతన్ ఫ్లవర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## జిల్లాలో పత్తి కొనుగోలు పున: ప్రారంభం

### జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాబొద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాబొద్దీన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆధార్ ఆథరైజేషన్ ఓటిపి సర్వర్ నిర్వహణలో సాంకేతిక సమస్య కారణంగా నిలిపివేసిన పత్తి కొనుగోలు ప్రక్రియను ఫిబ్రవరి 22 నుండి పున:ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం సిసిఐ వారికి పత్తి కొనుగోలు సమస్యపై వివరించగా, సిసిఐ వారి అనుమతితో జిల్లాలో పత్తి కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులు వారికి కేటాయించిన టోకెన్ ప్రకారంగా ఆయా నిర్ణీత తేదీలలో తేమ శాతం, నిబంధనల ప్రకారం పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. పత్తి రైతులు తామే స్వయంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి నేరుగా తమ పంటను సిసిఐ వారికి విక్రయించాలని, ఆధార్ గుర్తింపు కోసం వేలిముద్ర స్కాన్ చేయించుకోవాలని తెలిపారు.

## గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం..

### నూతన గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని, తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్ బాబు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతామని.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని తెలిపారు.

## తూము వారి వివాహ వేడుకలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

### నూతన వదువరులను ఆశీర్వదించిన రాజేశ్వర్ రావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తూము వారి వివాహ వేడుకలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, కూకట్ పల్లీ ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన తూము వాసు పటేల్ హరిత దంపతుల కూతురు కావ్య, అల్లుడు ప్రణయ్ కుమార్ ల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి కలకాలం సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

## ఘనంగా తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ వేడుకలు..

### జెడ్‌పిహెచ్‌సి విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ల పంపిణి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కూకట్ పల్లి ఎల్లమ్మ బండ లోని జిల్లా పరిషత్ ఉన్నతం పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి, విద్యార్థులకు ప్యాడ్, పోచ్, పెన్, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ గల ఎగ్జామినేషన్ కిట్టును అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారితోపాటు మణికంఠ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, శ్రీనివాస్ తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, లక్ష్మప్ప, విట్టల్ గౌడ్, సిద్దయ్య, గోవిందు, సుధారాణి, విజయలక్ష్మి, కిరణ్మయి, స్లివారెడ్డి, అర్చన, మౌనిక, సరోజ, రజిత తదితరు తెల్ల హరికృష్ణ, వారి బృందానికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన క్యాలెండర్న్ ఆవిష్కరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్ ఎస్సై రుద్రక్రాంతి కుమార్

టైమ్స్ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలొ శుక్రవారం రోజున పోలీస్ సర్కిల్ కార్యాలయంలొ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్, మరియు ఎస్సై రుద్ర కాంతి కుమార్ టీవీ 999 న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వంటివి న్యూస్ చానల్స్ మరియు వార్త పత్రికలు. రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు చేసే పనులను ప్రజలకు తెలియజేయడం మరియు ప్రజలకు కావలసిన అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయడంలొ ప్రాముఖ్యత చాలా గొప్పదని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వెలుగు కార్యాలయం, అలాగే తదితర కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీవీ 999 న్యూస్ చానల్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి మరియు విలేఖరి షేక్ జానీ, ఓరుగంటి సుభాష్, పల్లా సత్యనారాయణ, వంగాల వెంకన్న, శ్రీనివాసు, యాకయ్య, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## పీజేఆర్ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్,చిల్డ్రన్ పార్క్ పనుల పరిశీలన..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి ఈఈ గోవర్ధన్ గౌడ్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్, మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్, నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియ చేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, పోశెట్టిగౌడ్, జీహెచ్ ఏం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈఈ రమేష్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూతురు పెళ్లిలో గుండెపోటుతో కుప్పకూలిన తండ్రి

గుండెపోటుతో రోజు ఎంతో మంది ప్రాణాలు విడుస్తున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా చాలా మంది హార్ట్ ఎటాక్‌తో చనిపోతున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. కుమార్తె వివాహ వేడుకలో తండ్రి గుండెపోటుతో మృతి చెందడం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం రామేశ్వరపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు వెల్లడించిన వివరాల ప్రకారం రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన కుడిక్యాల బాలచంద్రం(56) వృత్తిరీత్యా కామారెడ్డిలో స్థిరపడ్డారు. ఆయనకు భార్య రాజమణి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు కనకమహాలక్ష్మీ వివాహం బెంగళూరుకు చెందిన రాఘవేంద్రతో జరిపించాలని ఇటీవల నిశ్చయించారు. ఈ మేరకు శుక్రవారం జంగంపల్లి శివారులోని బిటిఎస్ సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో వైభవంగా పెళ్లి ఏర్పాట్లు చేశారు. బంధుమిత్రులంతా ఈ వేడుకకు హాజరయ్యారు. వివాహ క్రతువులో భాగంగా కన్యా దానం చేసిన అనంతరం తీవ్ర అస్వస్థతకు గురైన బాలచంద్ర పెళ్లి మండపంలోనే కుప్పకూలిపోయాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పెద్ద మల్లారెడ్డిలో శ్రీ వన దుర్గ (పెద్దమ్మ) షష్టమ వార్షికోత్సవం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో శ్రీ వనదుర్గ పెద్దమ్మ షష్టమ వార్షికోత్సవము ఆదివారం 16 తేదీన ఉదయం 9 గంటలకు పెద్దమ్మ పెద్ది రాజు,ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, గ్రామ దేవతల (పోచమ్మల) పండగ బోనాలు తీయుట జరుపుకున్నారు. 17 తేదీన ఉదయం 11 గంటలకు 30 నిమిషాలకు శ్రీ శ్రీశ్రీ పెద్దమ్మ పెద్దరాజుల కల్యాణోత్సవము జరుగుతుంది. తదుపరి ఒడి బియ్యం పోయటం కార్యక్రమం,మధ్యాహ్నం 1గంటకుఅన్నదాన కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు అమ్మవారికి బోనాలు తీయుట జరుపుకుంటారు. 16 తేదీ ఆదివారం నుండి 18 తేదీన మంగళవారం వరకు మూడు రోజులపాటు ప్రతిరోజు రాత్రి 8 గంటల నుండి కళాబృందం వారిచే ఒగ్గు కథ చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని శ్రీ శ్రీశ్రీ వనదుర్గ (పెద్దమ్మ)దేవాలయ కమిటీ ముదిరాజు సంఘం పెద్దమ్మ గుడిసభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ సభ్యులు తెలిపారు

# కేసీఆర్ వల్లే రాయలసీమ ఎత్తిపోతలకు నీళ్లు



మొదటి పేజీ తరువాయి)..

శ్రీశైలం నీటిని ప్రతిరోజూ 10 టీఎంసీలను రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏపీకి తరలించే ప్రయత్నాలను అడ్డుకోలేదని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేసి పోతిరెడ్డిపాడుకు జలాలను తరలించుకు పోయేందుకు సహకరించారని అన్నారు. ఆ తర్వాత ఏపీ సీఎం జగన్‌తో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకుని రాయలసీమ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం పెట్టి ఉండేది కాదన్నారు. ఆనాటి పరిస్థితులే నేడు చంద్రబాబుతో నీటి పంచాయతీకి కారణమన్నారు. కేసీఆర్ కొట్టాలంటే తప్పుచేసిన కొడుకు, కూతురు, అల్లుడును కొట్టుకోవాలని, కాంగ్రెస్ కార్యకర్తలను కొడతానంటే ఊరుకోరని హెచ్చరించారు. తమ హయాంలో ఆర్టీసీ ఫ్రీ జర్నీ, గ్యాస్, ఉచిత కరెంట్‌తోపాటు అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తాము మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పారు. పాలమూరు జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగాన నిలబెట్టేందుకు చేస్తున్న కృషిని కొందరు అడ్డుకుంటున్నారని, ప్రజలు వారి కుట్రలకు బలికావొద్దని సూచించారు. ప్రాజెక్టులు, పరిశ్రమలను పూర్తి చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రాజెక్టులకు భూములు కోల్పోతే, కావాల్సిన పరిహారం అందిస్తామని, ఎకరానికి రూ. పది లక్షల నుంచి 20 లక్షలు అందిస్తామని తెలిపారు. తాము ఏడాదిలోపే 56వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని వివరించారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందన్న కేసీఆర్‌కు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎందుకు కనబడటం లేదని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం కంటే ముందు బీసీ కులగణన చేస్తే.. తాము అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో ఇందిరమ్మ ఇండ్లు ఉన్న గ్రామాల్లోనే తాము పోటీ చేస్తాం.. డబుల్ బెడ్‌రూమ్స్ ఉన్న గ్రామాల్లోనే పోటీ చేయడానికి బీఆర్ఎస్ నేతలు సిద్ధమా అని ప్రశ్నించారు. మార్చి 31 నాటికి రైతు భరోసా ప్రతి రైతు ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మిస్తే.. కాంగ్రెస్‌కు మంచి పేరు వస్తోందని ప్రజలను రెచ్చగొట్టి లగచర్లలో జిల్లా కలెక్టర్‌పై దాడులు చేయించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్లలో వేల కోట్లు కమీషన్ తీసుకున్న చరిత్రమీదన్నారు. మక్తల్, నారాయణపేట ఎత్తిపోతల పథకం గురించి తాను 2014లో నాటి అసెంబ్లీలో మాట్లాడానని, అది తాను సీఎం అయిన తర్వాత కార్యరూపం దాల్చిందన్నారు. గత పాలకులు ప్రాజెక్టులు సరిగ్గా నిర్మించి వుంటే.. కృష్ణా జలాల వాటాలో మనకు రావాల్సిన 811 టీఎంసీల నీళ్లు వినియోగంలోకి వచ్చేవని తెలిపారు. అందుకే పదేండ్ల గత పాలకుల పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనను ఒకసారి చూసి ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, బీజేపీ ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు వాకిట శ్రీహరి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, అనిరుధ్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## భాష ఆధారంగా విభజన వద్దు..

మొదటి పేజీ తరువాయి)..



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, 98వ అఖిల భారతీయ మరాఠీ సమ్మేళన్ అధినేత సాహితీవేత్త తారా భావల్కర్ ప్రభృతులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడు రోజుల అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్‌ను న్యూఢిల్లీలో 71 ఏళ్ల తరువాత, మరాఠీకి ప్రాచీన సాంస్కృతిక భాష హోదా మంజూరు చేసిన ఒక ఏడాది తరువాత నిర్వహిస్తున్నారు. ఛత్రపతి శివాజీ 350వ పట్టాభిషేక మహోత్సవం, ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలో నిర్వహిస్తున్నట్లు మోడీ తెలియజేశారు.

# పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి)..



జలాల్లో కాంగ్రెస్ చేస్తున్న ద్రోహానికి వ్యతిరేకంగానే ఆనాడు 40 రోజులు పాటు అసెంబ్లీని స్థంభింపజేశామని తెలిపారు. రేవంత్‌రెడ్డి వక్రీకరించినంత మాత్రాన చరిత్ర మారుతుందా..?%౏ %ఆయన వక్రబుద్ధి ప్రజలకు తెలియకుండా పోతుందా..? అని ప్రశ్నించారు. పోతిరెడ్డి పాడు నీళ్లు తరలిస్తుంటే హారతులు ఇచ్చింది,వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలనే చరిత్ర మరిచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెతను గుర్తు చేస్తోందని అన్నారు. చంద్రబాబుకు ఊడిగం చేసినా మోడీకి భయపడి బడే భాయ్ అన్నా అది రేవంత్ లాంటి ఊసరవెల్లికే సాధ్యం అని వ్యాఖ్యానించారు. చెల్లని రూపాయికి గీతలెక్కువ, చేతగాని రేవంత్ రెడ్డికి కోతలెక్కువ అని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పనికిమాలిన పద్నాలుగు నెలల పాలన మీద చర్చకు తాను సిద్ధం అని, సిఎం సవాలను స్వీకరిస్తున్నా అని ప్రకటించారు. ఏ రోజు చర్చ చేద్దాం.. ఎక్కడ చర్చ చేద్దాం రేవంత్‌రెడ్డే చెప్పాలని అన్నారు. సిఎం చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తానని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు సిఎం ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తానని చెప్పారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో పాటు, రుణమాఫీ సంగతి, రైతుబంధు సంగతి, మహాలక్ష్మి పథకం సంగతి, పెంచవలసిన పెన్షన్ల సంగతి, నిరుద్యోగ భృతి సంగతి, ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఎల సంగతి, పెన్షనర్లకు ఇవ్వని పెన్షన్ బెనిఫిట్‌ల సంగతి సకలం చర్చిస్తానని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి పిచ్చి ప్రేలాపనలను ఉతికి ఆరేసే చాకిరేవు పెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి కుసంస్కారి కనుకే కెసిఆర్‌పై కక్ష పూరిత ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. దవడలు పగల గొట్టాల్సివస్తే అన్నింటా దగా చేసి ఎపి కృష్ణా జలాల దోపిడీని నిలువరించలేకపోతున్న రేవంత్‌రెడ్డి దవడనే పగలగొట్టాలని అన్నారు. అరుపులు,పెడబొబ్బలతో రాష్ట్ర సాగు తాగు నీళ్ల కష్టాలు తీర్చలేవు అంటూ రేవంత్ రెడ్డి ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. నిందలు వేయడం మాని నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని సూచించారు. కడుపులో విషం పెట్టుకుని కుళ్ళు కుతంత్రాలతో పాలన చేస్తే ఫలితాలు రావు అని, అబద్దాల కోసం అజ్ఞానిలా బుర్రను వాడే బదులు పది మందికి ఉపయోగపడేలా పాలన అందించడానికి ప్రయత్నించాంటూ సిఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు.

అందరికీ రుణమాఫీ.. అందమైన కట్టుకథ : అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరికి ఏం సమాధానం చెబుతారని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనే అని, 420 హామీల అమలు వట్టి బూటకమే అని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరని పేర్కొన్నారు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోవాలని సూచించారు. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్దులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అన్నారు. గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తారని, ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించాలని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు%౏% అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బిఆర్ఎస్ పక్షాన పిలుపునిచ్చారు.

## 50 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ స్కెచ్

మొదటి పేజీ తరువాయి)..




పంపిస్తే.. తిరిగి వెనక్కి పంపుతామని, ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్ కోసం బిల్లు పంపితేనే మీరు, మేము కలిసి కేంద్రాన్ని ఒప్పిద్దాం అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 3.95 కోట్ల మందికి ఆధార్ కార్డులున్నాయని, మరో 20 నుంచి 25 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందని తెలిపారు. అలాంటిది కులగణన సర్వేలో జనాభా 3.70 కోట్లకు ఎలా తగ్గిందని, ఇంకా 60 లక్షల మంది ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 14 నెలలైనా ఉద్యోగులకు పీఆర్సీ వేయలేదని, కేంద్ర ప్రభుత్వం ఐదు డీఏలు ఇస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క డీఏ కూడా ఇవ్వలేదని విమర్శించారు. పదవీ విరమణ పొందిన వారికి డబ్బులు ఇచ్చేందుకు 15 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఉద్యోగులకు నెలకు రూ.1000 కోట్ల బిల్లులు ఇవ్వాల్సి ఉండగా.. ప్రభుత్వం రూ.300 కోట్లకు సీలింగ్ విధించిందని, మిగిలినవి ఎవరిస్తారని ప్రశ్నించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. నిరుద్యోగ భృతికి దిక్కే లేదని, ఒక్కో నిరు ద్యోగికి రూ.56 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8,500 కోట్లు పెండింగులో ఉన్నాయని, 15% కమీషన్లు ఇస్తేనే ఆరోగ్యశ్రీ బిల్లులు ఇస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లపై కాంగ్రెస్ నేతలు బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌కు చుక్క నీరు ఇవ్వొద్దు

- కృష్ణా రివర్ బోర్డుకు తెలంగాణ విజ్ఞప్తి బోర్డు చైర్మన్ అతుల్‌జైన్‌కు
- అధికారికంగా లేఖ ఇచ్చిన రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి
- ఇప్పటికే వాటాకు మించి కృష్ణా జలాలు తరలించుకుపోయిందని
- ఫిర్యాదు ఎపి అభ్యర్థనతో శుక్రవారం నాటి బోర్డు సమావేశం
- వాయిదా తెలంగాణ అధికారుల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన కొర్రితో రెండు తెలుగు రాష్ట్రాల కృష్ణా నదీ నీటి వినియోగంపై శుక్రవా రం జరగాల్సిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బో ర్డు(కెఆర్ఎంబి) సమావేశం వాయిదా పడిం ది. అప్పటికే అన్నింటికి సన్నద్దమైన జలసౌధ కు చేరుకున్న తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశం వాయిదాపై త మ నిరసన వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మ న్ అతుల్ జైన్ తో తెలంగాణ అధికారులు సమావేశమై తమ వాదనలను వినిపించారు. ప్రస్తుత నీటి సంవత్సరం2024-25 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణాబోర్డు లెక్కల ప్రకారం గా నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుం చి ఎక్కువ



నీటినివినియోగించుకుందని, ఇక పై కృష్ణా నదీ జలాలలో ఒక్క చుక్క కూడా ఆంధ్రప్రదేశ్ కు తరలించకుండా అడ్డుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు తెలంగా ణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రా హుల్ బొజ్జా అధికారికంగా బోర్డు చైర్మన్‌కు లేఖను అందజేశారు. తెలంగాణకు ఈ ఏడా ది మే వరకు కావాల్సిన తాగునీటి అవసరాలకు 17 టిఎంసి,సాగునీటి అవసరాలకు గాను 90టిఎంసి కలిపి మొత్తం 107 టిఎంసిల నీటిని విడుదల చేయాలని ఆలేఖలో కోరారు. ఆమేరకు ప్రాజెక్టుల వారీగా మే 31వ తేదీ వరకు ఉన్న సాగు, తాగునీటి డిమాండ్ల వివరాలను కూడా బోర్డు చైర్మన్ అతుల్ జైన్‌కు అందజేశారు.

వెనుకడుగు వేస్తున్న ఏపీ : కృష్ణా నదీ యాజమాన్యం బోర్డు ప్రత్యేక సమావేశానికి హాజరుకాకుండా ఏపీ అధికారులు వెనుకడుగు వేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లుగా తెలుస్తున్నది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మే నెలాఖరు దాకా కృష్ణా నదీ నీటి వినియోగం అంశంపై వివాదాలకు అస్కారం ఉండొద్దనే లక్షంతో శుక్రవారం ప్రత్యే సమావేశాన్ని కృష్ణాబోర్డు ఏర్పాటుచేసింది. అయితే ఇప్పటికే తమ నీటివాటాకు మించి వాడుకున్న ఏపీ సర్కారు బోర్డు సమావేశానికి హాజరుకాకుండా వాయిదా కోరడం గమనార్హం. వాస్తవానికి బోర్డు ప్రత్యేక సమావేశం విషయమై రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు కృష్ణా బోర్డు ముందుస్తుగానే సమాచారాన్ని అందించింది. ఇదే సమయంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ అతుల్ జైన్‌ను కలుసుకుని తెలంగాణకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం జరగాల్సిన సమావేశానికి తెలంగాణ అధికారులు సన్నద్ధం అయ్యారు. అయితే హఠాత్తుగా ఏపీ ప్రభుత్వం నుంచి బోర్డు సమావేశాన్ని వాయిదావేయాలన్న సమాచారం రావడంతో అందరూ అవాక్కైయ్యారు. ఈ మేరకు ఏపీ వాటర్ రిసోర్స్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ నుంచి కృష్ణా బోర్డుకు అధికారికంగా లేఖ అందింది. తమకు ముందుగా నిర్ణయించిన అధికారిక సమావేశాలు ఉన్నందున శుక్రవారం నాటి బోర్డు సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని, దానిని సోమవారం మధ్యాహ్నం వాయిదా వేయాలని సూచించారు. దాంతో కృష్ణా వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ అధికారికంగా సమావేశాన్ని సోమవారం 24వ తేదీ నాటికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

ట్రిబ్యునల్ వాదనలు వాయిదా : కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ వాదనలు మార్చి 24వ తేదీకి వాయిదా పడింది. ఈనెల 19వ తేదీ నుంచి ట్రిబ్యునల్ వాదనలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎస్ వైద్యనాథన్ వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరిగి ట్రిబ్యునల్ మార్చి 24 నుంచి 26వ తేదీ వరకు వాదనలు కొనసాగనున్నాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999